# వయసు - వ్యామోహం

## వేదగిరి రాంబాబు



రోహిణి మనసాలోచనల్తో చికాకైపోయింది.

ఆఫీసుకి చేరుకున్న తర్వాత కూడా ఆ ఆలోచన్లామెని విడిచిపెట్ట లేదు. పని చేయాలనిపించడం లేదు.

పోనీ శలవు పెట్టి ఇంటికి వెళ్ళిపోదామంటే ఇంటిదగ్గర అస్సలు మనశ్శాంతి వుండదు.

'హుఁ... చేతులారా చేసుకున్నది! అంతా తన ప్రారబ్ధం! ఇప్పుడనుకుని మాత్రం ప్రయోజన మేముంది?'

బావ రమణిని ప్రేమించాడని తెలిసి కూడా అతన్నే పెళ్ళి చేసుకుంటానని మొండికేసి కూర్చోవడం తన మూర్ఖత్వం. అమ్మా నాన్నలకు తనొక్కర్తే కూతురు కావడంతో ఆస్తికోసం అత్తయ్యామావయ్యలు తనని కోడలుగా చేసుకోవాలని వువ్విళ్ళూర సాగారు. ఫలితంగా బావ మరెవర్నో ప్రేమించినా తనకే దక్కాడు.

ప్రాణంకన్న మిన్నగా ప్రేమించిన బావని భర్తగా పొందగల్గినందుకు గర్వించింది. ఆ గర్వమెంతో కాలం నిలువలేదు. బావ భౌతికంగా తనకి దగ్గరైనా, మానసికంగా తన కెంతో దూరమనె విషయం అర్థమైపోయింది.

అప్పటికే చేతులు కాలాయ్! ఆకులు పట్టుకుని మాత్రం లాభమేంటి? జీవితాంతం వుత్తర దక్షిణ ధృవాల్లాగానే కాపురం చెయ్యాలి

తనంటే ప్రత్యేకమైన అభిమానం లేకున్నా పర్లేదు. తను దాని కంతగా బాధపడదు... కానీ తను మాట్లాడితేనే చికాకు! పొద్దునకి పొద్దున తనేమన్నదని చెయ్యాగాడా చేసుకున్నాడు...

ఆమెకి కళ్ళవెంట నీళ్ళు వచ్చాయ్. ఎవరైనా చూస్తారేమోనని గబుక్కున కర్చీఫందుకుని కళ్ళద్దుకోసాగింది.

"నమస్కారం మేడమ్..." పలకరింపుతో వులిక్కిపడి తలెత్తి చూసింది రోహిణి.

ఎదురుగా ఈశ్వర్!

ఆశ్చర్యంతోపాటు ఆనందం కూడా వేసింది.

"నమస్కారం! రండి కూర్చోండి" పెదాలమీదకి నవ్వు తెచ్చుకుంటూ అంది.

"ఏంటి విశేషాలు? ఎలా వున్నారు?– చెప్పండి" అన్నాడీశ్వర్ తనూ నవ్వుతూ ఆమె కెదురుగా వున్న కుర్చీలో కూలబడి.

"ఏమున్నాయ్? అన్నీ మామూలేలే. అన్నట్టు మీరివూరెప్పుడొచ్చారు?"

"బావగార్ని, చెల్లెల్ని పండక్కి తీసుకెళ్ళడానికి వచ్చాను. తిరిగి రాత్రి బండిలో వెళ్ళిపోతున్నాం. ఈలోపు మిమ్మల్నోసారి పలకరించి పోదామని వచ్చాను. ఇదీ సంక్షిప్తంగా నా రాకకి కారణం" చిన్నగా నవ్వాడీశ్వర్.

ఎంత ప్రశాంతంగా నవ్వుతాడు!

ఇతనికి, బావకి ఎంతో తేడా వుంది. తనని చూస్తే చాలు బావ నవ్వుమొహం కూడా వికృతంగా మారిపోతుంది.

ఈశ్వర్ చిరునవ్వు, బావ చిరాకు చూపులు కంటిముందు మెదిలాయ్ రోహిణికి.

"ఏంటి మేడమ్! అంత తీవ్రంగా ఆలోచించేస్తున్నారు!" మళ్ళీ చిరునవ్వు.

ఈశ్వర్‌కి తనంటే ఎంత ఇష్టం! అతని సాన్నిధ్యంలో కొంతవరకైనా చిరాకుని మర్చిపోవచ్చు. కానీ ఇక్కడింతమంది

మధ్యలో అతనితో ఎలా ఫ్రీగా మాట్లాడ గలదు ?

"మీకింకా పన్లేమైనా వున్నాయా పూర్ణో ?" అడిగిం దతన్ని.

"మరో ఇద్దరు స్నేహితులున్నారు. వాళ్ళని పలకరించాలి."

"అయితే ఒకపని చెయ్యకూడదూ ?"

"ఏంటి ?"

"ఇప్పుడు కాస బిజీగా వుంది మీరలా మీ స్నేహితుల్ని చూసొచ్చి సాయంత్రం ఐదుగంటలకల్లా వచ్చేశారంటే ఇద్దరం కలిసి మా ఇంటికి వెళ్దాం. అప్పుడు మనసం వచ్చినంత సేపు కబుర్లు చెప్పుకోవచ్చు."

"విత్ ప్లెజర్! అలాగే ఐదు గంటలకల్లా వస్తాను" వెళ్ళిపోయాడీశ్వర్.

అతను వెళ్ళిపోయినా ఆమె ఆలోచనలన్నీ అతని చుట్టూనే తిరగసాగాయ్. తనంటే అతని కెందు కంత ఆరాధన! తనారోజు అంత క్రూరంగా ప్రవర్తించినా ఎందుకింకా తనంటే అభిమానం! అసలు ఆరోజు తను చేసింది మంచి పనేనా ?

★ ★ ★

ఆ రోజుతో ఫైనలియర్ పరీక్షలై పోయాయ్.

విద్యానగర్ రైల్వేస్టేషన్లో కలిశాడీశ్వర్.

"ఏమండీ! ఇవాళ మీతో ఓ విషయం మాట్లాడాలను కుంటున్నాను" అన్నాడు పన్నగా నవ్వుతూ.

"మాట్లాడండి" తనూ నవ్వింది.

"ఇప్పుడు కాదండీ-పరీక్ష అయిపోయిన తర్వాత..."

"పర్లేదు. ఇప్పుడు చెప్పండి." అతనేం చెప్పాలనుకుంటున్నాడో తనకి తెలుసు. తనంటే అతనికి వెర్రి ఆరాధనే విషయం తనకేకాదు, క్లాసులో అందరికీ తెలుసు. అతని దగ్గర్నుంచి ప్రేమకి సంబంధించిన మాటలు ఎప్పుడో ఒకప్పుడు వినాల్సొస్తుందని తనూహించింది.

అతను చదువులోనేకాదు నడవడి విషయంలో కూడా అందరి మన్ననలని పొందుతున్న మనిషి. అంతకుమించి మంచి ఆస్తిపరుడని కూడా వింది. అయినా తన మనసతని మీదకి మళ్ళడంలేదు.

అందుక్కారణం అతన్లో లోపమేమి


BHARAT ENTERPRISES..
REGD NO: 250178 FINANCE & SAVINGS
MIHIJAM-815354 (BIHAR)

TO WHOM IT MAY CONCERN
Certified that M/s Bharat Enterprises (Regd. No. 250178) is running Finance & Savings business at MIHIJAM-815354 (Bihar) and giving loans with 100% Guarantee to solve personal problems of "BIHAR GROUP" members. M/s. Bharat Enterprises is giving best services to public and it is one of the best Organisations of BIHAR STATE.
(N. L. Prasad)
Magst. 1st. Class
JAMTARA

30-11-78 లోపుల చేరిన వారికి మాత్రమే ఋణ సౌకర్యం లభించును! త్వర పడండి!

ఋణ సౌకర్యం

ప్రతి సభ్యునకు రూ॥ 5,000 ల వరకు కంపెనీ ఋణం మంజూరు చేయును! లోను పొందుటకు ఎట్టి విధమైన సెక్యూరిటీలు అవసరం లేదు! సభ్యునిగా చేరిన వెంటనే ఋణం కొరకు అప్లికేషన్ పెట్టుకొనవచ్చును! లోను కొరకు పూర్తి వివరములు మెంబరు అయిన వారికి మాత్రమే పంపబడును!

మీరు చెల్లించు సొమ్మునకు పూర్తి సెంట్రల్ బ్యాంకు గ్యారంటీ కలదు!
మొత్తం బహుమతులు: రూ॥ 38,40,000
మొత్తం సభ్యులు: 99,999 (ఇంకా ఎన్నో ప్రత్యేక ఆకర్షణలు కలవు) ✻ మీ సభ్యత్వపు మొదటి నెల సొమ్ము రూ॥ 25/- సెంట్రల్ బ్యాంకు డ్రాఫ్టు M.O / I.P.O ద్వారా నేడే పై అడ్రసుకు పంపండి!

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అనసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.

వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

యూకాన్



పేలుచుండ్రు నివారిణి.

అన్నిషాపులలోదొరకును

యూన్ ఫార్మా, విజయవాడ - 2.

దాలి మిట్

కాదండీ ముఖ్యంగా అలస్యమైతే...

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs. SEENU & Co., MADRAS-21

## వయసు-వ్యామోహం

కాదు. అప్పటికే తన మనసుని బావ పూర్తిగా ఆక్రమించేశాడు.

అందుకే ఇష్టంవచ్చినట్లే వేవో మాట్లాడి తనమీదున్న అతనిఅభిప్రాయాన్ని చెడగొట్టాలని నిశ్చయించుకుంది.

"ఇప్పుడు కాదండీ...పోనీ సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌కి వస్తారా ?" నసిగాడు.

"ఏంటి ? పబ్లిక్ గార్డెన్స్‌కి రావాలా ! మీ వుద్దేశం...?" తెచ్చిపెట్టుకున్న కోపంతో గద్దించింది తను.

"అబ్బే... అది కాదండీ ... దయచేసి వేరేగా అనుకోకండి ... మీతో వంటరిగా మాట్లాడాలని అలా అన్నాను. అంతే !" అతన్లో కంగారు అధికమైంది. అతని అవస్థ చూస్తుంటే తనకి నవ్వొస్తోంది.

తనని అతను పెళ్ళి చేసుకోవడమనేది జరగని విషయం. అయినా అతని నోటి నించి అతని కోరికని వినాలని మనసు తహ తహలాడింది.

"ఏం మాట్లాడదల్చుకున్నారో ఇక్కడే మాట్లాడండి" అంది తను.

"ఇవాళ్టితో మన పరీక్షలైపోతున్నాయ్ -రేపు మావూరెళ్ళిపోతున్నాను. అందుకనీ విషయం మీతో మాట్లాడి..."

"ఏ విషయం?" కావాలనే అడిగింది తను.

"అదే... మీరంటే నాకు చాలా ఇష్టం. మీక్కూడా ఇష్టమైతే ఈ విషయం మా నాన్నగారికి చెప్పాలని..."

"నా జవాబు చెప్పబోయే ముందు మిమ్మల్నో ప్రశ్న అడుగుతాను. మన క్లాసులో ఎంతో మంది అమ్మాయిలున్నారు మరి, నాళ్ళెవ్వరంటే కలగని ఇష్టం మీకు నేనంటేనే ఎందుకు కలిగింది? నేనెప్పుడూ మీతో సరదాగా కూడా మాట్లాడలేదే!"

దూరంగా లోకల్ రైలు వస్తూ కనిపించింది.

ఆమె అలా అనేసరికి ఈశ్వర్‌కి తల దిమ్మెక్కి పోయినట్లనిపించింది. కోపంతో మొహం జేవురించింది. ఏదో చెప్పాలని నోరు తెరవబోయి, మానుకున్నాడు.

"సారీ మిష్టర్! నా కిటువంటి ప్రేమ లన్నా ప్రేమ పెళ్ళిళ్ళన్నా మంచి అభిప్రాయం లేదు" మళ్ళీ తనే అంది.

అప్పటి అతని మొహం ఇప్పటికీ తన కళ్ళముందు మెదుల్తూనే వుంది.

అతని మొహంలోని భావాలు వర్ణనాతీతం. అతన్నంతగా బాధ పెట్టినందుకు తనకే బాధ వేసింది అయినా తప్పదు. అప్పటికే తన మనసు పూర్తిగా బావపరమై పోయింది. మరో మగవాడికి తన మనసులో స్థానం లేదు.

ఇంతలో బండి ప్లాట్‌ఫారం మీదకి రావడంతో తను లేడీస్ కంపార్ట్‌మెంట్‌లోకి, అతను పక్క కంపార్ట్‌మెంటులోకి ఎక్కారు.

అంతే! అప్పట్నో మళ్ళీ అతను కనిపించ లేదు.

పరీక్షలైపోగానే తనకి బావతో పెళ్ళై పోయింది. పెళ్ళికి ఆహ్వానిస్తూ ఈశ్వర్‌కి శుభలేఖ పంపింది.

'నాకు కొన్ని అర్జంటు పనులుండడం వల్ల వివాహానికి రాలేకపోతున్నానని, మీ వివాహ జీవితం ఎంతో మాధుర్యాన్ని నింపుకుని సెలయేరులా సాగిపోవాలని కోరుకుంటున్నా'నని వుత్తరం రాస్తూ-రాధా కృష్ణుల వినామిల్ పెయింట్‌ని బహుమతిగా పంపించాడు.

ఆ తర్వాత తనకి వుద్యోగం వచ్చిందని తెలిసినప్పుడు కూడా వుత్తరం ద్వారా తన సంతోషాన్ని తెలియజేశాడు.

ఒకటికి రెండుసార్లు పనిగట్టుకుని ఆఫీసుకొచ్చి పలకరించి వెళ్ళాడు. అతన్ని చూస్తుంటే జాలితోపాటు అభిమానం కూడా కలుగ సాగింది.

ఇతన్ని కాదని బావని చేసుకోవడంలో తప్పు చేశానేమో- ఈ ఆలోచన రాగానే ఇంక ఆలోచించలేక పోయింది రోహిణి. బలవంతాన ఆ ఆలోచనలని మనసులోనించి

VENUS COLLEGE OF COMMERCE
53-A, Usman Road, T. Nagar, MADRAS-17, Ph : 440603.
(Recognised by I. M. C., Bombay)

శిక్షణ ఇవ్వబడును:
డి.కాం. (ఐ యమ్.సి.) [ట్యుటోరియల్ /పోస్టల్] యమ్.బి.ఎ. & సి.ఎ.
(ట్యుటోరియల్ మాత్రం)
బి.కాం. (ఆంధ్రా, ఉస్మానియ, యస్. వి. యూనివర్శిటీ)
సి.ఎ.ఐ ఐ బి., ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్సు
స్టేట్ బ్యాంకు ప్రొబేషనరి ఆఫీసర్సు పరీక్షలు
ప్రాస్పెక్టసు కొరకు రు. 3/-ఎమ్.ఒ. చేయండి.

DR. Y. RAMOJI RAO,
M. A., M. Ed., Ph. D.,
Director of Studies.

# ద్రౌపది అయిదుగురికి భార్య ఎలా అయింది ?

పాంచాల రాజపుత్రి పాండవులు అయిదుగురికి భార్య ఎలా అయినదీ భారతంలో ఒక రీతిగా చెప్పబడింది. తను కొక భిక్ష దొరికిందంటే, అయిదుగురూ దానిని అనుభవించాలని కుంతి ఆదేశించినటు ఉన్నది అంతేకాక వ్యాస మహర్షి మరొక విధంగా సమర్థించినట్లూ ఉన్నది-

ఈ విషయం మార్కండేయపురాణంలో మరొక రీతిగా కానవస్తున్నది.

యుద్ధంలో మరణించినరాక్షసులందరూ భారతదేశంలోని రాజకుటుంబాలలో జన్మించారు స్వాభావికమైన దుష్టబుద్ధివల్ల వాళ్ళు ప్రజలను హింసిస్తూ ఉండేవారు. వారి బరువును మొయ్యలేక భూదేవి మేరు పర్వతం మీదవున్న దేవతలతో మొరపెట్టుకున్నది దుష్టులైన ఆ రాజులనువధించి, భూభారాన్ని తగ్గించడానికి దేవతలు నిశ్చయించి తమ తమ అంశాలతో భూమికి అవతరించారు ఇంద్రునితోపాటు అతని భార్య-పరమ పతివ్రత శచీదేవి కూడా భూమికి అవతరించింది. ఇంద్రునితేజస్సు ధర్మజ భీమ- అర్జున- నకుల- సహదేవులు అయిదుగురి యందున్నూ సంక్రమించినది. వాస్తవానికి వీరు అయిదుగురున్నూ ఇంద్ర పుత్రులే ! కాని యుధిష్ఠిర - భీమ - అర్జునులు ముగ్గురూ పృథకు - కుంతీ దేవికి పుత్రులయినా పార్థుడనే పేరు అర్జునుడియందే రూఢమైనట్లు. వీరందరూ ఇంద్రుని కుమారులే అయినా ఇంద్రపుత్రుడనే పేరు అర్జునుడియందే ప్రసిద్ధమయింది.

కౌరవులతోడి యుద్ధంలో ఈ పాండవులే దుష్టరాజులనందర్నీ సంహరించి భూభారాన్ని తగ్గించారు పాండవులయిదుగురూ పంచభూత స్వరూపాలట! ధర్మరాజుపృథివీ స్వరూపుడు అందువల్లనే భూమి మాదిరిగానే ఆయనకూ సహనశక్తి అధికంగా అలవడినది భూమి సర్వంసహ గదా! భీమసేనుడు వాయుస్వరూపుడు. అందువల్లనే వాయువునకుండే గొప్ప బలం ఆయనకు వచ్చింది. అర్జునుడు జలస్వరూపుడట! నకులుడు అగ్ని స్వరూపుడనీ, సహదేవుడు ఆకాశ స్వరూపుడనీ ఆ పురాణంలో ఉన్నది.

మహాపతివ్రత అయిన శచీదేవి పాంచాల రాజగృహంలో యజ్ఞవేదికలో యాజ్ఞసేనిగా అవతరించినది పంచపాండవులూ ఇంద్రాంశంవల ఉద్భవించిన వారే కాబట్టి వారందరికీ ఆమె భార్య అయినది. అయిదుగురికీ ఒక్కతే భార్యకావడం కొంత విరుద్ధంగా కనబడినా, పయి కారణంవల్ల ఆమె అయిదుగురికి పత్ని కావలసి వచ్చినది.

ఈ విషయాన్నే వ్యాసమహర్షి మహాభారతంలో మరొక విధంగా సమర్థించాడు.

—బులుసు వేంకట రమణయ్య

తోసివేయడాన్కి ప్రయత్నిస్తూ ఎదురుగా వున్న ఫైలందుకుంది.

* * *

సరిగ్గా అయిదు నిముషాలు తక్కువ అయిదుగంటలకు కొచ్చాడీశ్వర్.

అతన్ని చూడగానే రోహిణి గుండెలు ఆనందంతో కొట్టుకోసాగాయ్.

"మీ పనైపోయిందా ? ఇంక మనం బయల్దేరవచ్చా ?" అడిగాడతను.

"వన్ మినిట్" టేబుల్ సర్ది, సొరుగు లాక్ చేసి బయల్దేరింది.

ముందతను, వెనుక తను !

- ఇలా ఆఫీసుకొచ్చి తీసుకెళ్ళమని ఎన్ని సార్లు బ్రతిమాలింది బావని.

'ఆఫీసొదలగానే నాకింకేమీ పనుండదనుకున్నావా- నిన్ను స్కూటర్ మీద తిప్పడం తప్ప' భర్త చిరాకు మొహం కనిపించేసరికి ఆమెలోని వుత్సాహం నీరుగారి పోయేది.

"మీరీపూట నామాట కాదనగూడదు. మీ ఇంటిదాకా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నడిచిపోదాం" ఈశ్వర్ ఆశగా రోహిణి వంక చూస్తూ అన్నాడు.

రోహిణికి అతన్ని నిరుత్సాహపరచాలనిపించలేదు. అదీగాకుండా తనకి వెంటనే ఇంటికి వెళ్ళాలని పించడంలేదు. అందుకే మౌనంగా తలూపింది!

ఇద్దరూ నడుస్తూ బయల్దేరారు కబుర్లు చెప్పుకుంటూ.

అతనేమేమో చెప్తున్నాడు. ఆమె వింటోంది.

మధ్య మధ్య ఆమె నవ్వుతోంది. అతను పరవశించిపోతున్నాడు.

"కాస్త కాఫీ తాగి వెళ్దాం" దార్లో కామత్ హోటల్ చూస్తూ అన్నాడతను.

"పదండి..." ఆమెకి కాఫీ తాగాలనిపించింది.

ఇద్దరూ కామత్‌లోకి దారి తీశారు.

"టిఫినేమైనా తీసుకుంటారా ?" అడిగాడతను.

"నాకక్కర్లేదు మీరేమైనా తీసుకుంటే తీసుకోండి."

"రెండు కాఫీ..." ఆర్డరిచ్చాడతను.

ఇద్దరూ ఏవేవో కాలేజీనాటి విషయాలు మాట్లాడుకొని నవ్వుకొన్నారు

కాఫీ తాగడం పూర్తి చేసి ఇద్దరూ లేచారు. ఆమె వద్దంటున్నా అతనే బిల్లు చెల్లించాడు.

ఆమె మనసెంతో ఆనందంగా వుంది.

అతనికి ఎంతో తృప్తిగా వుంది.

ఇద్దరూ హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ నల్లకుంట దాకా నడిచి వచ్చారు.

కూరల బండ్లని చూడగానే ఆమె ఠక్కునాగిపోయింది ఆమెతోపాటే అతనూ ఆగిపోయాడు.

'కనీసం కూరలు కూడా ఆయన తేరు. ఇంటి పనన్నీ తనే చూసుకోవాలి. ఏ మాత్రం లోపం కనిపించినా నానా గొడవా చేస్తారు పొద్దునకి పొద్దున ఇట్టో కూర చేయలేదని ఎంత గొడవ చేశారూ! పొద్దున

# అపూర్వమైన పోటీ

## కనీవినీ ఎరుగని పోటీ

**రు. 1000 లు బహుమతులు పొందండి.**


విద్యార్థులు, అధ్యాపకులు, యింకా ఎవరైనా పాల్గొనవచ్చు.

*డిసెంబరు 1 లోగా రు. 3/-లు పంపండి.*

ఆ తేది తరువాత మీకు ఒక మంచి పుస్తకం వస్తుంది. తెలుగులో అటువంటి పుస్తకం, యిటువంటి పోటీ మీరెప్పుడూ చూచిగాని, చదివిగాని వుండరు. అందులో అన్ని వివరాలూ వుంటాయి. అది యింటిల్లపాదికి ఆనందాన్ని, ఆలోచనను కలిగించగలదని హామీ యివ్వగలము. వెంటనే వ్రాయండి :

**సి.వి.యస్. ధన్, డైరెక్టర్,**
రవి కళాశాల, బ్రాడీపేట, గుంటూరు-522 002.







## వయసు-వ్యామోహం

విషయం గుర్తుకు రాగానే రోహిణి మనసు మళ్ళీ చికాకై పోయింది.

ఎదురుగా వున్న కూరల బండికేసి నడిచింది.

"టమేటాలెలా?" అడిగింది.

చెప్పాడతను.

ఏరి బుట్టలో వెయ్యసాగింది తనూ కూడా. కాయల ఏరడంలో ఆమెకు సహాయపడసాగాడీశ్వర్.

అవన్నీ తూయించి సంచిలో వేయించుకుంది రోహిణి. హఠాత్తుగా డబ్బులు తీసి కూరలతనికిచ్చాడీశ్వర్.

"ఇందాక హోటల్లో ఇచ్చారంటే అర్థముంది. ఇక్కడ కూడా డబ్బులు మీరే ఎందుకిచ్చారు?" ఆశ్చర్యంగాను, చిరు కోపంగాను అడిగిందామె.

"జీవితాంతం మీరు కొనే వస్తువులన్నింటికీ నేనే డబ్బులివ్వాలనుకున్నాను. ఆ అదృష్టం నాకెలానూ లేదు. కనీసం ఈ ఒక్కపూటైనా ఆ అనుభూతిని పొందనీయండి" అన్నాడతను జీరపోయిన గొంతుతో మొహం పక్కకి తిప్పేసుకుంటూ.

ఆ మాట లామె గుండెల్ని తాకాయ్. కళ్ళవెంట నీళ్ళు తిరిగాయ్. ఏమీ మాట్లాడలేక పోయింది.


రెండడుగులు వేయగానే "మరి నేవస్తా" అటుగా పోతున్న ఆటోను నిలిపి, ఎక్కుతూ అన్నాడీశ్వర్.

అతన్నాగమనాలని, ఏమేమో చెప్పాలని అనిపించిందామెకి. అయినా మాట్లాడలేక పోయింది.

ఆటో వాళ్ళిద్దరి మధ్యా దూరాన్ని పెంచుతూ సర్రున దూసుకు పోయింది.

ఇంటికి చేరుకుని నీరసంగా పడక్కుర్చీలో వాలిపోయింది రోహిణి. రకరకాల ఆలోచన్లామె మనసుని ముసరసాగాయ్.

ఈశ్వర్‌కి పెళ్ళైపోయింది. అతని భార్య అతన్ని ఖచ్చితంగా ఆరాధిస్తూనే వుంటుంది. ఈశ్వర్ తనని ప్రేమిస్తున్నాడు. తను బావని ప్రేమించింది. బావ మరెవర్నో ప్రేమిస్తున్నాడు. కోరుకున్న వాళ్ళెవ్వరికీ దొరకలేదు. కనీసం దొరికిన వాళ్ళతో రాజీ కూడా పడడంలేదు.







# వంటలు

## కేబేజీ పచ్చడి

కావలసినవస్తువులు:— కేబేజీ ఒక పెద్ద సైజు, నూనె ½ కేజీ, చింతపండు ¼ కేజీ, ఎండు మిరప 100 గ్రాములు, ఇంగువ ½ స్పూను, శనగపప్పు 100 గ్రా. మినపపప్పు 100 గ్రాములు, తగినంత పోపు సామాన్లు.

తయారుచేయు విధానం:— కేబేజీని ముక్కలుగా తరిగి, అందులో ఉప్పు, పసుపు, చింతపండు కలుపవలెను. ఆ తర్వాత ఎండు మిరప గుండను చల్లి రెండు మూడు రోజులు ఉంచవలెను. వేడిచేసిన నూనెలో, పోపు ద్రవ్యాలు వేసి నిలువ వుంచిన కేబేజీ ముక్కలలో వేసి, బాగా కలియబెట్టాలి. శనగపప్పు, మినపపప్పు నూనెలో కొద్దిగా వేయించి, యిందులో మిశ్రమం గావిస్తే కేబేజీ పచ్చడి మరింత రుచికరంగా వుంటుంది.

— శ్రీమతి ప్రభా మల్లిబాబు.

## కొబ్బరిపాలతో వడియాలు

కావలసిన వస్తువులు:— కొబ్బరికాయ ఒకటి, బియ్యప్పిండి—పావుకేజి, తగినంత ఉప్పు, కారం, కొంచెంజీలకర్ర, తినేసోడా కొంచెం.

ముందుగా కొబ్బరి (కాస్త ముదురుగా ఉండాలి) తురిమి, దానిలో కొంచెం నీరు పోసి, బాగా మరిగించి వడకట్టిన, కొబ్బరి పాలు వస్తాయి. ఈ పాలు స్టౌ మీద పెట్టి బాగా మరుగుతున్న సమయంలో బియ్యప్పిండిని పోస్తూ కలుపుకోవాలి. (దంపుడు పిండి ఐతే మంచిది) అటుపైన క్రిందకు దించి, నీరు చాలని యెడల కొద్దిగా చిలకరించుకొని రొట్టెలపిండి కంటే మృదువుగా ఉండేటట్టు చేసుకోవాలి. కొద్దిగా తినేసోడా ఉప్పు, కారం, జీలకర్ర అవీ వేసుకొని బాగా కలుపుకోవాలి.

తెల్లని శుభ్రమైన గుడ్డ తడిపి, ఆరవేసి దాని పైన జంతికల గొట్టము సహాయముతో ఈ పిండినంతటినీ జంతికల మాదిరిగా ఆరవేసుకోవాలి. బాగా ఎండిన పిదప డబ్బాలో వేసి మూత పెట్టుకుంటే చాలా రోజులు నిలువ ఉంటాయి.

— ఎల్. శ్యామల.

## వయసు-వ్యామోహం

జీవితంలో తలచినవన్నీ జరగకపోవచ్చు. అంతమాత్రాన నిరుత్సాహ పడిపోయి, తనతోపాటే తనని నమ్ముకున్న వాళ్ళని కూడా బాధపెట్టడం అవివేకం.

ఈశ్వర్ ఇంకా తనని పూర్వంలాగావే ప్రేమిస్తున్నాడని ఆనందపడిందేగాని తన లాగే మరో స్త్రీ ఇరుకునబడి నలిగిపోతోందని ఆలోచించలేదు. సరిగ్గా తను బావతో పడుతున్న బాధనే ఈశ్వర్ భార్యకూడా ఈశ్వర్‌వల్ల పడుతూంటుంది.

తనకిలాగానే ఆమె బాధపట్టానికి వీల్లేదు.

వెంటనే కాగితం, కలం అందుకొంది రోహిణి.

ఈశ్వర్‌గార్కి—

యవ్వనంలోకి అడుగు పెట్టింతర్వాత వయసు వ్యామోహంలో ప్రతిమనిషి ఎవర్నో ఒక్కర్నైనా ప్రేమించక తప్పదు. ఒక్క మాటలో చెప్పాలంటే అది ప్రేమకాదు ఆకర్షణ. వయసు వ్యామోహంలోంచి బయట పడాల్సిన వయసులోకి అడుగు పెట్టాం. జీవితంలో జరగని విషయాల గురించి ఆలోచించి బాధపడడం అవివేకం. అదీకాకుండా మనం ప్రేమించిన వాళ్ళు మనకు భాగస్వాములుగాదొరకడం అదృష్టం కాదు—మనల్ని ప్రేమించేవాళ్ళు దొరకడం అదృష్టం. దొరికిన అదృష్టాన్ని కాలదన్నుకోవద్దు. మీ పూర్తి ప్రేమకి పాత్రురాలు ఆమె మాత్రమే! ఇదే ఓ మంచి స్నేహితురాలిగా నా సలహా—

రోహిణి.

ఉత్తరాన్ని ముగించి, కవర్లో పెట్టి అంటించి, దాన్ని వెంటనే దగ్గర్లో వున్న పోస్ట్ డబ్బాలో వేసివస్తేగాని ఆమె మనస్సు కొద్దిగానైనా తృప్తిపడలేదు.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna